క్లుప్తంగా

ముస్తాబైన జగ్జీవన్‌రాం విగ్రహం



అయిజ: బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్స వాలు శుక్రవారం నిర్వహించనున్న సందర్భం గా గురువారం మున్సిపాలిటీలోని ఎస్సీ కాల నీలో బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి మున్సి పల్ సిబ్బంది రంగులుపూసి ముస్తాబు చేశా రు. బాబుజగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలకు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావా లని అఖిలపక్ష కమిటీ నాయకులు కోరారు.

నేడు జగ్జీవన్ రాం జయంతి

గద్వాల అర్బన్: భారత ఉపప్రధాని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడులను విజ యవంతం చేయాలని దళిత ఐక్యవేదిక నాయ కుడు ఆర్ మోహన్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకుడు హనుమంతు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రి ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద వే డుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్ర జాసంఘాలు, రాజకీయ నాయకులు, కుల సం ఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజశేఖర్‌శర్మ



మానవపాడు: మండలంలోని ఏ బుర్దిపాడుకు చెందిన రాజశేఖర్‌శర్మకు భారతీయ జనతాపార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్య క్షుడిగా గురువారం నియమించారు. ఈ సంద ర్భంగా ఆయన మా ట్లాడారు. ఈ సందర్భం గా గద్వాల జిల్లా బీజే వైఎం అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యాలయ కార్యదర్శిగా పనిచేసి సేవలను అందిచామన్నారు. ఉ మ్మడి పాలమూరు జిల్లా నుంచి రాష్ట్ర కమిటీ లో చోటు లభించడం ఆనందం అని తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్ర పదవి బాధ్యతలు అప్పగించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

నర్సరీ పరిశీలన

మానవపాడు: మండలంలోని అమరవాయి, కలుకుంట్ల, మద్దూరు, మానవపాడు గ్రామా లలో నర్సరీలను గురువారం ఎంపీడీఓ అంజ నేయరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నర్సరీలలో మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించాలని తెలి పారు. నర్సరీలోని మొక్కలు ఎండకుండా తగు జాగ్రతలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

మామూళ్లు వసూలు : వ్యక్తిపై కేసు నమోదు

రాజోళి: విలేకరి అని చెప్పి మామూళ్లు వసూ లు చేస్తున్న వ్యక్తిపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ జగదీశ్వర్ తెలిపారు. వివరా ల్లోకి వెళితే గ్రామానికి చెందిన కొందరు రైతు లు తమ కల్లంలో వ్యవసాయ పనుల నిమిత్తం మట్టి తరలిస్తుండగా, తూర్పు గార్లపాడుకు చెందిన నాగేశ్వర్‌రెడ్డి వారిని అడ్డుకున్నారు. సదరు రైతులు తమ వ్యక్తిగత అవసరాల నిమిత్తం మట్టిని తీసుకెళ్తున్నామని చెప్పగా, వినకుండా ఒక ట్రాక్టర్‌కు రూ.5వేల చొప్పున మామూళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. గతం లో రైతుల నుంచి రూ.2 వేల చొప్పున మామూళ్లు వసూలు చేశాడు. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా వసూలు చేశాడు. ఇప్పుడు ఇవ్వక పోతే మట్టి ఎలా తీసుకెళ్తారో చూస్తానని భయ భ్రాంతులకు గురి చేశాడు. దీంతో రైతులు పోలీసులు ఆశ్రయించారు. స్పందించిన ఎస్‌ఐ జగదీశ్వర్ విచారణ చేపట్టి, గతంలో ఇసుక, మట్టి తరలిస్తున్న వారిని, ట్రాక్టర్ల యజమా నులను బెదిరించి మామూళ్లు వసూలు చేశా డని తెలియడంతో నాగేశ్వర్‌రెడ్డిపై కేసు నమో దు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

గద్వాల అర్బన్: ప్రజాధనాన్ని కార్పొరేట్ శక్తు లకు దొచిపెట్టడమే లక్ష్యంగా పాలవర్గాలు పని చేస్తున్నాయని, ఎలక్టోరల్ బాండ్ల అంశాలపై శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఇక్బాల్ పాషా, కో-కన్వీ ్వనర్ హనుమంతు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాన్ని ప్రజాస్వామికవా దులు, ప్రొఫెసర్లు, నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మద్యం పట్టివేత

ఉండవెల్లి: మండలంలోని ప్రాగటూరులో ఎన్ని కల సందర్భంగా బెల్ట్ షాపుల్లో తనిఖీ నిర్వ హించగా 9.9లీటర్ల మద్యం పట్టుకున్నట్లు హె డ్ కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపారు. గురువారం ప్రాగటూరులోని మోహన్‌రాజు ఇంట్లో అక్ర మంగా మద్యం అమ్మకాలు చేస్తున్న తరుణం లో 9.9 లీటర్ల మద్యాన్ని పట్టుకుని ఏఎస్‌ఐ సు బ్బారెడ్డి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రూ.8690 ఉంటుందని పేర్కొన్నారు.

‘ఉపాధి’ వేతనాల పెంపు

- రూ.28 పెంచిన కేంద్ర ప్రభుత్వం
- వ్యవసాయానికి అనుసంధానం చేయాలంటున్న రైతులు
- హర్షం వ్యక్తం చేస్తున్న కూలీలు



చెన్నిపాడులో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

మానవపాడు: ఉపాధిహామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వం ఊరటనిచ్చే తీపి కబురు ఇచ్చింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రోజువా రీ వేతనం పెంచుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన కూలీ రేట్లు ఈ నెల ఒకటో తేదీ నుంచి అమల్లోకి వచ్చాయి. మండ లంలోని మొత్త 16 గ్రామాలున్నాయి. వాటిలో దాదాపు 4వేలకు పైగా జాబ్‌కార్డులున్నాయి. 2,865 మంది ఉపాధి కూలీలు ఉన్నారు. ఉపాధి హామీ కూలీ రేట్లు పెంచడంతో మండలంలో పని చేస్తున్న 3వేల మంది కూలీలకు ఉపాధి లభించిం ది. మండలంలో ప్రస్తుతం ఉపాధి పనులు ఊపం దుకున్నాయి. వ్యవసాయ పనులు కూడా లేక పోవ డంతో రోజువారి ఉపాధిహామీ పనికి హాజరయ్యే కూలీల సంఖ్య రెండు వారాల కంటే ప్రస్తుతం పెరి గిందని అధికారులు పేర్కొంటున్నారు.

రూ.272 నుంచి రూ.300లకు పెంపు...

ఉపాధిహామీ పనిలో భాగంగా ప్రస్తుతం హరితహా రంలో మొక్కల సంరక్షణ, కాల్వల్లో పూడికతీత, వ ర్షపునీరు వడిసి పట్టే గుంతల తవ్వకం వంటి పను లు చేపడుతున్నారు. ఉపాధి హామీ కూలీలు రోజు వారిగా పని చేసే వారికి రూ.272 నుంచి ఉండగా తాజాగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం రోజుకు రూ.28 పెంచడంతో రూ. 272 నుంచి రూ.300 కూలీలకు చెల్లించను న్నారు.

వ్యవసాయానికి అనుసంధానం చేయాలి

వ్యవసాయ పంట పనులకోసం కూలీలకు విత్తనా లు, నాట్లు వేయడానికి దాదాపు రూ.350 నుంచి రూ.600 దాకా కూలీలు ఆయా సీజన్ అనుసరించి విపరితంగా పెరుగుతున్నాయి. వ్యవసాయం చేసే రైతులకు ఉపయోగపడే విధంగా ఉపాధి పనులు వ్యవసాయానికి అనుసంధానం చేస్తే బాగుంటుం ది. వ్యవసాయ పట్టుబడుల్లో కనీస ఖర్చులైన రైతు లకు తగ్గుతాయి. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి ఉపాధిహామీ కూలీలను వ్యవసాయా నికి అనుసంధానం చేయాలి.



గోకులపాడులో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

సద్వినియోగం చేసుకోవాలి



ప్రస్తుతం రూ.300 కూలీ ఉపాధి హామీకి ఇవ్వడంతో ఊరటనిచ్చే నిర్ణయం. కూలీలు నిర్ణీత సమయంలో పనికి వచ్చినట్లెయితే పూర్తి కూలీ వచ్చే అవకాశం ఉంటుంది. ఉపాధిహామీ కూలీలు అందరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వి నియోగం చేసుకోవాలి.

– విజయశంకర్, ఏపీఓ, మానవపాడు

పనిదినాలు పెంచాలి



కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ కూలీలకు రూ.28 పెంచడంతో రూ.300 ఇస్తునందుకు సంతో షం. కానీ కూలీల పని దినాలు కూడా పెంచాలి. ఇప్పటి వరకు ఆవే పని దినాలు ఉండటంతో పని చేసే వాళ్లకు ఇబ్బందులున్నాయి. వందరో జుల నుంచి రెండువందల రోజులకు ఉపాధి హామీ పని దినాలు పెంచాలి.

– నరసింహులు, గోకులపాడు

నీడ ఏర్పాటు చేయాలి..



ఎండ తీవ్రతలు రోజురోజుకు ఎక్కువగా పెరుగుతున్నాయి. సుమారు దాదాపు ఒక్కోసారి 3 కిలోమీటర్ల పనికోసం వెళ్లాల్సి వస్తుందో అలాంట ప్పుడు నడుచుకుంటూ వెళ్లి తిరిగి ఎండలో నడుచుకుంటు రావాలి. ఎండ ఎక్కువగా ఉంటుంది. ఎండ నుంచి రక్షణ కోసం నీడను ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– రాముడు, చెన్నిపాడు

వరి పంటను పరిశీలించిన ఏఓ



రైతులతో కలిసి పంటను పరిశీలిస్తున్న ఏఓ



ఆరగిద్దలో వరి పంటను పరిశీలిస్తున్న ఏఈఓ

గద్వాలవ్యవసాయం: నీటి ఎద్దడి నేపథ్యంలో గురు వారం మండలంలోని కుర్వపల్లిలో వరి పంటలను మండల వ్యవసాయ అధికారి ప్రతాప్‌కుమార్ పరిశీ లించారు. గ్రామంలోని రైతులు బోరుబావుల కింద వరిసాగు చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతు లతో నీటి ఎద్దడిపై చర్చించారు. బోరు బావుల్లో నీరు తగ్గిందని రైతులు పేర్కొన్నారు. అయితే పంట ప్రస్తుతం గింజ గట్టి పడే చివరి దశలో ఉం దని, మరో వారం, పదిరోజుల్లో కోతకు వస్తుంద న్నారు. బోర్లలో నీరు తగ్గినా నీటి తడులు సరిపో తాయని రైతులతో చెప్పారు.

గట్టు: యాసంగిలో రైతులు సాగు చేసిన పంటలను వ్యవసాయ విస్తర్ణ అధికారి తిరుమలేష్ పరిశీలిం చారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు గురువారం ఆరగిద్ద శివారులో వరి పంటను ఏఈఓ పరిశీలించారు. నెట్టెంపాడు కాల్వ ద్వారా యాసంగి పంటలకు నీరు ఇవ్వలేమని అధికారులు ముందస్తుగానే తెలియజేయడంతో కేవలం బోరు నీరు అందుబాటులో ఉన్న రైతులు మాత్రమే పం టలను సాగు చేసుకున్నట్లు రైతులు ఏఈఓ దృష్టికి తీసుకొచ్చారు. ఆరగిద్ద శివారులో ఎలాంటి పంట నష్టం జరగలేదని, మరి కొద్ది రోజుల్లో యాసంగిలో నీటి తడుల ఆధారంగా సాగు చేసుకున్న పంటలు చేతికొస్తాయని ఏఈఓ తెలిపారు.

అలంపూర్ రూరల్: అలంపూర్ శివారులోని లిఫ్ట్ కిం ద సాగుచేసిన మొక్కజొన్న పంటను ఏఈఓలు సాయిరాం, అనిత, శిరిషలు గురువారం పరిశీలిం చారు. పంట పరిస్థితి, నీటి వసతిపై రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు పంటలపై సూచ నలు, సలహాలు ఇచ్చారు.

బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని షాబాద్‌కు చెందిన చాకలి వెంకటన్న ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కర్నూల్ ప్రభుత్వా స్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు గురువారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడిని పరా మర్శించి ఆరోగ్యంపై ఆరా తీశారు. అనం తరం మెరుగైన వైద్యం అందించాలని వైద్యు లకు సూచించారు. ఆయన వెంట మాజీ ఆలయ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, రాముడు, మద్దిలేటి, తదితరులు ఉన్నారు.

స్తంభాన్ని ఢీకొట్టిన కారు



గట్టు: మండలంలోని బల్గెర గ్రామ సమీపం లో గు రువారం తెల్లవారు జామున కారు అదుపు తప్పి రో డ్డు పక్కనున్న విద్యుత్ స్తం భాన్ని ఢీ కొట్టింది. వివరాల్లోకి వెళితే తప్పెట్ల మొర్సుకు చెందిన వ్యక్తి కర్ణాటకలోని యర గెర ప్రాంతంలో నివశిస్తుండగా, తమ సమీప బంధువుల ఇంటికి చాగదోణకు వెళ్లి గురు వారం తిరుగు ప్రయాణమై, మల్లంపల్లి మీదుగా బ ల్గెరకు బయలు దేరాడు. బల్గెర సమీపంలోకి రాగా నే కారు అదుపు తప్పి రోడ్డు పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయట పడ్డా డు. స్థానికులు గమనించి, డ్రైవర్‌ను హుటా హుటిన అయిజలోని ప్రైవేట్ ఆస్పత్రికి తర లించారు. విద్యు త్ స్తంభం విరిగి కారుపై పడింది. విద్యుత్ తీగలు తెగిపోక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు.

బూడిదపాడులో ధ్వజస్తంభ ప్రతిష్ఠ



ధ్వజస్తంభ ప్రతిష్ఠ నిర్వహించిన అర్చకులు

మల్దకల్: మండలంలోని బూడిదపాడులో గురు వారం చెన్నకేశవ స్వామి ఆలయ పునర్ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, ఆలయ శిఖర, బొడ్రాయి ప్రతి ష్ఠను వేదపండితులు మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపం డితులు సత్యప్రమోదచార్యులు, శ్రీపతి, శ్రావణ్‌కు మార్, పాండురంగాస్వామిలు బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠ కార్యక్రమం చేపట్టారు. వేదపండితులు ధ్వజస్తంభంతో పాటు, నూతన ఆ లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠ నిర్వ హించారు. కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ఆలయ నిర్మాణ దాతలు నారాయణ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి కుటుంబసభ్యులు తది తరులు పాల్గొన్నారు.

అమరవాయిలో ఘనంగా రథోత్సవం



గంగా భవానీ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన భక్తులు

మల్దకల్: మండలంలోని అమరవాయిలో శ్రీ చింత లాముని, నల్లారెడ్డిస్వామి వారి రథోత్సవం గురు వారం కనుల పండువగా నిర్వహించారు. రథోత్స వాన్ని తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపా ల్‌రెడ్డి, నిర్వాహకులు చంద్రశేఖర్‌రెడ్డి, సత్యానారా యణ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విక్రంసింహారెడ్డి, పాండు రంగారెడ్డి, రాధాకృష్ణారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, కృష్ణా రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మన్న, నల్లన్న, పూజారులు పెద్దనల్లన్న, చిన్ననల్లన్న, పాండురంగయ్య, ప్రభా కర్, రంగస్వామి, నల్లన్నలు పాల్గొన్నారు.



అమరవాయిలో పూజలు చేస్తున్న భక్తులు

శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠ

అయిజ: మండలంలోని చిన్న తాండ్రపాడులో గం గా భవానీ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమా న్ని వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠకు గ్రామ ప్రజలతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజర య్యారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకుడు సం కాపురం రాముడు ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదా లతో పాటు భోజన వసతి కల్పించారు.

మరోసారి మోదీనే ప్రధాని అవుతారు



గద్వాల రూరల్: మరోసారి నరేంద్రమోదీనే దేశ ప్రధాని అవుతారని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డి అన్నారు. గురువా రం డీకే బంగ్లాలో పార్లమెంట్ ఎన్నికల సంద ర్భంగా కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. నాగర్‌కర్నూల్‌లో ఎంపీ అభ్య ర్థిగా పార్టీ బలపర్చిన భరత్‌ను పెద్ద మెజారి టీతో గెలిపించేలా కృషి చేయాలన్నారు. బీజే పీ మరోసారి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్ర జలకు అభివృద్ధి సాధ్యమతుంద న్నారు.కార్యక్రమంలో రాంచంద్రారెడ్డి, బలి గెర శివారెడ్డి, సంజీవ్‌భరద్వాజ్, బండల వెం కట్రాములు, వెంకటేశ్వర్‌రెడ్డి, జయశ్రీ, త్యా గరాజు, దేవదాసు పాల్గొన్నారు.

తుంగభద్రలో మడుగు పరిశీలన



మద్దూరులో తుంగభద్ర తాటిమాను మడుగును పరిశీలిస్తున్న అధికారులు

మానవపాడు: వేసవి నేపథ్యంలో నీటికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుం టున్నామని ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి, మిషన్‌భగీ రథ ఏఈ రాఘువేంద్ర తెలిపారు. గురువారం మం డలంలోని మద్దూరులోని ఎంపీపీ అశోక్‌రెడ్డితో కలిసి తుంగభద్రలో తాటిమాను మడుగు పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తుంగ భద్రలో తాటిమాను మడుగు నీటిని పరిశీలించి దాదాపు గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరం ఉం టుందన్నారు. అదేవిధంగా గ్రామంలోని పాతబా వులు, బోరులను మరమ్మతు చేయిస్తున్నామన్నా రు. గ్రామాలలో నీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలతో వెళ్తున్నామ న్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అశోక్‌రెడ్డి, కార్య దర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్



క్రీడలను ప్రారంభిస్తున్న మహబూబ్‌నగర్ ఎస్‌ఐ బాల వెంకటరమణ

అయిజ: ఉగాది పండుగ సందర్భంగా మండలం లోని చిన్న తాండ్రపాడులో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతోంది. గురువారం మహ బూబ్‌నగర్ ఎస్ఐ బాల వెంకటరమణ ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టాస్ వేసి క్రీడలు ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ మాట్లా డారు. క్రీడల్లో ఓటమి, గెలుపులు సహజమని, వాటిని స్పూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూ చించారు. క్రీడాకారులు నిరంతరం కృషిచేసి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మహేష్ నాయకుడు, మోటివేషన్ స్పీకర్, రవీంద్ర ధీర, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ పండుగను జయప్రదం చేయాలి



గొర్లఖాన్‌దొడ్డి కర పత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

గట్టు: జిల్లా కేంద్రంలో ఈ నెల 12న నిర్వహించే అంబేడ్కర్ ఆలోచన పండుగ, ర్యాలీ కార్యక్రమా లను జయప్రదం చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు వసంత్ కోరారు. గురువారం గొర్లఖాన్‌దొడ్డి, సల్కాపురం గ్రామాల్లో అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు ఆయా గ్రామాల్లో పర్యటించిన కర పత్రాలు విడుదల చేశారు. అంబే ద్కర్ ఆలోచన పండుగకు ప్రొఫెసర్ కాశీం హాజర వుతున్నట్లు తెలిపారు. అంబేడ్కర్ ఆలోచన పండు గకు దళిత, బహుజనులు, ప్రజా సంఘాల నాయ కులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నాయకులు ప్రతి ఒక్కరూ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం పీటీసీ బొజ్జయ్య, మాజీ సర్పంచ్ సిద్దిరామప్ప, అం బేద్కర్ సంఘం నాయకులు వసంత్, నర్సిం హులు, గ్రామస్తులు వీరారెడ్డి, వీరేష్, తిమ్మప్ప, ప్రభు, శాంతిరాజు, నర్సింహులు, నారాయణ, డేవిడ్, వెంకట్రాముడు, బుడ్డయ్య పాల్గొన్నారు.

వడదెబ్బ తగలకుండా చర్యలు



మాట్లాడుతున్న డాక్టర్ రిజ్వానా తాన్విర్

మానవపాడు: వేసవికాలంలో వడదెబ్బ తగలకుం డా జాగ్రతలు తీసుకోవాలని డాక్టర్ రిజ్వానా తాన్విర్ సూచించారు. గురువారం మండలంలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడారు. గర్భిణులు, బాలిం తలు ఎండ నుంచి జాగ్రతలు పాటించాలన్నారు. ఎండకాలం నీరు ఎక్కువగా తాగాలని, పండ్ల రసాలు, మజ్జిగ, గంజి, ఆకుకూరలు, కురగాయలు ఆహారంగా తీసుకోవాలన్నారు. జిల్లా టీబీ అధికారి షాదిక్ మాట్లాడుతూ టీబీ వ్యాధి గుర్తించి వారికి మందులు పంపిణీ చేయాలన్నారు. టీబీ ఉన్న వారు తప్పనిసరిగా 6నెలలు మందులు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సత్య నారాయణ, హెలెన్, చంద్రన్న, సంధ్యారాణి, ఏఎ న్ఎంలు, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో సమస్యలను పరిష్కరించాలి

అలంపూర్: అలంపూర్ పట్టణంలో నెలకొన్న సమ స్యలను పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాల యంలో, మున్సిపాలిటీ కార్యాలయంలో సిబ్బందికి సీపీఎం నాయకులు వినతిపత్రాలు అందజేశారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలో పలు అంతర్గత రోడ్లు మంజూరైనా నిర్మించడం లేదని, అధికారులు పట్టించుకోవడం లేదని, వీధిలైట్లు పడడం లేదని, డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని పే ర్కొన్నారు. అనంతరం కార్యాలయంలో వినతి ప త్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయ కులు రాజు, నరసింహ, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవం



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



ప్రతిష్ఠించిన వేంకటేశ్వరస్వామి విగ్రహాలు

కొత్తకోట రూరల్: మండలంలోని కనిమెట్టలో 200ఏళ్ల కిందటి నుంచి స్వయంభూ వేంకటేశ్వ రుడు (గుండు)కు గ్రామస్తులు పూజలు చేస్తుండే వారు. ఐదేళ్ల క్రితం గ్రామస్తులందరూ చందాలు పోగు చేసి ఆలయాన్ని నిర్మించుకున్నారు. ఆలయం లో విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు మూడు రోజు లుగా విగ్రహాలకు వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామంలోని ప్రధాన వీధుల గుండా బాజా భజంత్రీలతో ఊరేగింపు చేశారు. గురువారం ఉదయం 7:45గంటలకు విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం కల్యాణోత్సవాన్ని వైభ వంగా నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావ రణం నెలకొంది.

మహిళల భద్రతకు షీటీమ్స్ భరోసా



విద్యార్థులకు బ్యాడ్జీలు, సర్టిఫికెట్స్ అందిస్తున్న ఎస్ఐ అంజద్

పెబ్బేరు రూరల్: మహిళల భద్రతకు షీటీమ్స్ భరోసా అని ఎస్ఐ అంజద్ అన్నారు. మండల కేం ద్రంలోని మోడల్ స్కూల్‌లో గురువారం అవగా హన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ మహిళలు, విద్యార్థినులు ఆపద సమయంలో షీ టీమ్స్ నంబర్ 6303923211 ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. మహిళలు, బాలికలపై ఆన్‌లైన్ అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్ల పై కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్ రైస్‌ఫాతిమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.